డెవలప్‌మెంట్ వాచ్


నాగేంద్ర కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించిన ముస్లిం కమ్యూనిటీ హాలు


సంతోష్‌నగర్‌లో రూ.20 లక్షలతో అందుబాటులోకి వచ్చిన కమ్యూనిటీ హాలు

ఏళ్లనాటి కల తీరిన వేళ..

గోపాలపట్నం: అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమప్రాధాన్యత కల్పించారు. పశ్చిమ నియోజకవర్గంలో వివిధ సామాజిక వర్గాల అవసరార్థం సామాజికి భవనాలు నిర్మించారు. 92వ వార్డు పద్మనాభ నగర్‌లో రూ. 2 కోట్లతో కాపు కమ్యూనిటీ హాలు, 89వ వార్డు నాగేంద్ర కాలనీలో రూ.20 లక్షలతో ముస్లిం కమ్యూనిటీ హాలు, సంతోష్‌నగర్‌లో రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మించారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సారథ్యంలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు జరిగాయి.


పద్మనాభనగర్‌లో రూ.2 కోట్లతో తుది దశకు చేరిన కమ్యూనిటీ హాలు

సంక్షేమ సారథికి పట్టంకట్టండి

- వైఎస్సార్‌సీపీని గెలిపించండి
- ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ
- పలు ప్రాంతాల్లో ఆడారి ఆనంద్‌తో కలిసి విస్తృత ప్రచారం


ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్


భవానీగార్డెన్స్‌లో మాట్లాడుతున్న బొత్స ఝాన్సీ, ఆడారి ఆనంద్‌కుమార్

కంచరపాలెం: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన పాలనపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని, మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే రావాలని బలంగా కోరుకుంటున్నారని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌తో కలిసి శనివారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ సంక్షేమ సారథిగా జగనన్న ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నార న్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఎంపీ అభ్యర్థిగా తనను, పశ్చిమ ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జీవీఎంసీ 57వ వార్డు ఐటీఐ కూడలి, 104 ఏరియా, మర్రిపాలెం పరిధిలో సుభాష్‌నగర్, గౌరీనగర్, తుమ్మడపాలెం, హ్యాపీహోమ్స్, సిద్దార్థ నగర్, భవానీగార్డెన్స్, శ్యామ్‌నగర్ ప్రాంతాల్లో శనివారం వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, రోడ్డు షో నిర్వహించారు. బొత్స ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పేద మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచారన్నారు. జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాల ఆకట్టుకుందన్నారు. చేసేవే చెప్పారని ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యే గణబాబు ఏనాడు నియోజకవర్గ ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. ఐదేళ్లకొకసారి ఓట్ల కోసం వచ్చే గణబాబు వంటి నేతలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సుపరిపాలన కావాలంటే అది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్న విషయం ఎవరూ మర్చిపోకూడదన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు పేడాడ రమణికుమారి, క్లస్టర్ ఇన్‌చార్జ్ పల్లా ఎర్నికుమార్, వార్డు అధ్యక్షుడు పిన్నింటి అప్పలరాజు, పి శ్రీనివాసరెడ్డి, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్ర షాపు ఏర్పాటుకు ఆదేశాలు


గోపాలపట్నం రైతు బజారులో అధికారులకు సూచనలిస్తున్న మార్కెటింగ్ డైరెక్టర్ ప్రశాంతి

గోపాలపట్నం: గోపాలపట్నం రైతు బజార్‌లో ఫిష్‌ఆంధ్రా, జనరిక్ మందులు అమ్మే షాపులను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ప్రశాంతి అధికారులకు సూచించారు. రైతుబజార్ ప్రాంగణంలో ఖాళీ ప్రదేశాన్ని వీటి కోసం వినియోగించుకోవాలన్నారు. గతంలో కూడా ఫిష్ అంధ్రా దుకాణం ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని గుర్తించామని అది త్వరలో ఏర్పాటు చేస్తామని అధికారులు ఆమెకు వివరించారు. ఇక్కడ ఉన్న ఆర్గానిక్ దుకాణాన్ని కూడా ఆమె పరిశీలించారు. రైతు బజార్‌లో వివిధ స్టాళ్లను పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ ఆర్‌జేడీ సుధాకర్, మార్కెటింగ్ డీడీ యర్రన్న, మార్కెటింగ్ అధికారి యాసిన్, ఈఓ నారాయణ రావు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


పాదచారులకు మజ్జిగ పంపిణీ నిర్వాహకులు

మల్కాపురం : జీవీఎంసీ 59వ వార్డు గాజువాక డిపో ఎదురుగా గల శ్రీకృష్ణసాయినగర్ వద్ద పాదచారులకు మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శ్రీకృష్ణసాయినగర్ గ్రామ అధ్యక్షుడు ముువ్వల కృష్ణారావు ప్రారంభించారు. గ్రామ అధ్యక్షుడు మువ్వల కృష్ణారావుయాదవ్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా తమ గ్రామంలో యువత,గ్రామ కమిటీ ప్రతినిధులంతా కలిసి ఈ చలివేంద్రాని ఏర్పాటు చేశామన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం పాలన


63వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బద్రీనాథ్

సింథియా : పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌టీయూసీ ఇన్‌చార్జి బద్రీనాథ్ కోరారు. శనివారం 63వ వార్డులో వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిలక రామ్మోహన్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు సోమాదులు సురేష్ ఆధ్వర్యంలో 159వ నంబర్ పోలింగ్ బూత్‌లో పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం ముఖ్యమంత్రి అమలు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా భాగస్వామ్యంతోనే 'ఉక్కు' పరిరక్షణ

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మికులు చేస్తున్న ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 1178వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా

- ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా
- వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్


ఆనంద్‌కుమార్‌కు హారతి పడుతున్న మహిళలు


మహిళకు మేనిఫెస్టోను వివరిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాను..మీలో ఒకడిగా..మీవాడిగా ఆదరిస్తున్నందుకు కృతజ్ఞుడ్ని. మీ రుణం తీర్చుకునేందుకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించండి..మీ అందరి బాగోగులు..మీ ప్రాంత అభివృద్ధిని చేసి చూపిస్తా అని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. 59వ వార్డులో శనివారం ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు ఆడారికి బ్రహ్మరథం పట్టారు. హారతులతో స్వాగతం పలికారు. గాజువాక ఆర్టీసీ డిపో నుంచి నక్కవానిపాలెం పరిధి వరకు డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంట్లో ఏదో పథకం పొందిన లబ్ధిదారులు ఉండడం..వారంతా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి మద్దతు తెలపడం ఆనందంగా ఉందని ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. మోసపూరిత మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబును నమ్మవద్దని పిలుపునిచ్చారు. మేనిఫెస్టోను పవిత్రంగా భావిస్తున్న వైఎస్సార్‌సీపీకి ప్రజలు ఓటేసి గెలిపించాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని, అభివృద్ధి చూసి ఆదరించాలని కోరారు. ఐదేళ్లకొకసారి ఓట్ల కోసం వచ్చే టీడీపీ అభ్యర్థి గణబాబుకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్ యాదవ్, వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే 58,60,61వ వార్డుల పరిధిలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. 60,61వ వార్డుల్లో ఇందిరాకాలనీ, మల్కాపురంలో కార్యక్రమంలో పార్టీ నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు డోర్ టూ డోర్ ప్రచారాన్ని చేపట్టారు.


అందరివాడు ఆనంద్ కుమార్

- డిప్యూటీ మేయర్ శ్రీధర్
- 52వ వార్డులో ఇంటింటి ప్రచారం


ఓటు అభ్యర్థిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

విశాఖ విద్య: పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ రాజకీయాలకు అతీతంగా చేపట్టిన సేవాకార్యక్రమాలతో అందరివాడుగా నిలిచారని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ అన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ 52వ వార్డు పరిధిలోని మర్రిపాలెం వుడా లే అవుట్ కాలనీలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మర్రిపాలెం గ్రీన్ బెల్ట్ ఏరియా నుంచి ప్రచారం ప్రారంభించి, వాకర్స్‌తో పాటు కొద్దిసేపు నడిచి, వైఎఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, బీఎల్ఏలు, వార్డు స్థాయి నాయకులు,మహిళా నాయకులతో కలసి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. వచ్చే ఐదేళ్లు కూడా ఆ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకుల ప్రలోభాలకు లొంగి, పొరపాటున వారికి ఓటు వేస్తే, ఇప్పుడున్న సంక్షేమ పథకాలకు ముగింపు ఇచ్చేస్తారన్నారు. కార్యక్రమంలో 52వ వార్డు అధ్యక్షుడు జియ్యాని మారుతీ, జీ.రామకృష్ణ, జియ్యాని విజయ్ కుమార్, మహిళా నాయకురాలు శ్రీదేవి వర్మ, వుడా లే అవుట్ కాలనీ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాజశ్యామల హోమం


హోమానికి అంకురార్పణ చేస్తున్న స్వామీజీలు

పెందుర్తి: విశాఖ శ్రీశారదాపీఠంలో రాజశ్యామల, వనదుర్గ, సుదర్శన నారసింహ హోమాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ క్రతువులో తొలిరోజు పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ ప్రత్యేక పూజలతో అంకురార్పణ చేశారు. శారదామాతకు విశేష పూజలు, గణపతి పూజ, సంకల్పం, దీక్షాధారణ, ప్రధాన మండపారాధన, అగ్నిమథనం, అగ్ని ప్రతిష్ఠ చేశారు. హోమ క్రతువులు, చతుర్వేద పారాయణ, మంగళవాయిద్యాల నడుమ విశేషంగా హోమాలు జరిపారు. ఆదివారం పూర్ణాహుతితో హోమ క్రతువు ముగుస్తుందని పీఠం ప్రతినిధులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీకి కేరళ కళాసమితి మద్దతు


మద్దతు తెలుపుతున్న కేరళ కళాసమితి సభ్యులు

మర్రిపాలెం: వైఎస్సార్‌సీపీ ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు కె.కె.రాజు, ఆడారి ఆనంద్‌కుమార్‌లకు కేరళ కళాసమితి ప్రతినిధులు మద్దతు ప్రకటించారు. శనివారం రాత్రి బిర్లా జంక్షన్ సమీపంలోని కేరళ కళా సమితి భవనంలో సమితి సభ్యులు 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో కె.కె.రాజు, ఆడారి ఆనంద్ కుమార్‌కు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడిందని, ఎన్నికల్లో తప్పక గెలుస్తారని పేర్కొన్నారు.

వార్డుల్లో ప్రచార హోరు


లక్ష్మీనగర్‌లో ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు, నమ్మి వెంకట కృష్ణ మూర్తి యాదవ్


89వ వార్డు ఆదర్శనగర్‌లో ప్రచారం చేస్తున్న దొడ్డి కిరణ్

గోపాలపట్నం: జీవీఎంసీ 91, 92, 89 వార్డుల్లో జోరుగా..హోరుగా ప్రచారాలు సాగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేస్తున్నారు. మండు టెండలో సైతం ఆనంద్ గెలుపే ధ్యేయంగా శ్రమిస్తున్నారు. కరపత్రాలను, బ్యాలెట్ నమూనాలను తీసుకువెళ్లి ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పిస్తున్నారు. 91వ వార్డు లక్ష్మీనగర్‌లో, 92వ వార్డు పద్మనాభనగర్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఓటర్లతో మమేకమయ్యారు. ఆడారి ఆనంద్‌కుమార్‌ను, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ మోసపూర్తి మేనిఫెస్టోను ఎవరూ నమ్మవద్దని కోరారు. చంద్రబాబు మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు అమలు చేయలేని హామీలతో ముందుకువచ్చాడని, కూటమిని చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆయనతో పాటు 90వ ఆర్డు అధ్యక్షుడు నమ్మి వెంకట కృష్ణ మూర్తి యాదవ్ , బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 89వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, డీకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొడ్డి కిరణ్ ఆదర్శనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు.